# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 06 ఆగష్టు 2025


## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**చాపాడు. ఆగస్టు 5. ప్రభాతవార్త:**

రైతులకు ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఒక్క పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారిని దేవి పద్మలత తెలిపారు. మంగళవారం మండలంలోని తప్పేట ఒబాయ పల్లె, రేపల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ఇస్తున్న పథకాలపై అవగాహనతో పాటు,వరి రైతులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిస్వప్న, అన్నవరం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చిట్టిబాబు. బేబీ, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులం ఇంకా మెరుగుపడాలి.

**తంబళ్లపల్లె ఆగస్టు 5 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె లోని గిరిజన గురుకుల పాఠశాల లో సౌకర్యాలతో పాటు విద్యా బోధనపై ఇంకా మెరుగుపడాల్సి ఉందని ఇప్పటికి మినరల్ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్ల మరమ్మత్తు,సౌకర్యాల కల్పనలో సహకరించిన అధికారులను అభినందిస్తూ ఇంకా కష్టపడాలని గురుకులంలో సత్ఫలితాలు సాధనకు సహకరించాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ త్యాగరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా పి4 అమలు

**కడప కలెక్టరేట్, జూలై 5 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, అదే కాంక్షతో జిల్లాలో కూడా అమలు చర్యలు పటిష్టం చేయాలని చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో పీ4 పై వీడియో కాన్ఫరెన్సు ద్వారా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్.డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్, సంబందిత అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అదేశాలా మేరకు జిల్లాలో ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాలో పేదరిక నిర్మూలనకు చేపడుతున్న పీ4 లక్ష్యాన్ని 2029 నాటికి సాకారం చేసేలా జిల్లా లో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశంతో మార్గదర్శుల నుంచి అందే చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుందన్నారు. అదే స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటోందనే విషయాన్ని ఉదహరిస్తూ.. ఆ చిన్న సాయమే మార్గదర్శులకు గొప్ప స్ఫూర్తి అన్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారన్నారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే అని.. ఆ దిశగా మార్గదర్శులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి చంద్రనాయక్, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జడ్పిటిసి కూటమి అభ్యర్థి ఖరారు

**ఒంటిమిట్ట . ఆగస్టు. 05(ప్రభాతవార్త)**

ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికకు కూటమి అభ్యర్థిగా మంగళవారం అందరి సలహాలు సూచనల మేరకు రోడ్డు భవనాల, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి. రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో అడ్డలూరి. ముద్దుకృష్ణారెడ్డిని తీర్మానం చేయడం జరిగింది. ఈ మేరకు ఈరోజు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో స్థానిక హరిత హోటల్ లో నాయకులు సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మండల కూటమి నాయకుల అభీష్టం మేరకు ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థిగా అడ్డలూరి. ముద్దు కృష్ణారెడ్డిని సిఫారసు చేయడం జరిగిందన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు తీర్మానం చేయడం జరిగినది అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి , నాయకులు కార్యకర్తలు అందరూ ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా ఏకతాటిపై పనిచేసి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు .ఈ మేరకు బీఫామ్ అందించడం జరిగిందన్నారు . మండల స్థాయి నాయకులందరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొని అభ్యర్థిని గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఇన్చార్జి చల్లా .బాబు , చిట్టిబాబు, ఒంటిమిట్ట మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ఉద్యమ స్ఫూర్తితో పి4 అమలుకు కృషి చేయాలి

**రాజంపేట, ఆగస్టు5 ప్రభాతవార్త**

పేదరిక నిర్మూలనకు పి 4 కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, ఇదో వినూత్న కార్యక్రమం అని, దీన్ని అమలు చేసేందుకు ఉద్యమ స్ఫూర్తితో అధికారులు అంతా పని చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు.మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి పి4 (ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమంపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, సిపిఓ వెంకట్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా మాట్లాడుతూ.... రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికి పి4 కార్యక్రమాన్ని వినూత్నంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మార్గదర్శులుగా నమోదైన వారు బంగారు కుటుంబాల అవసరాల మేరకు చేయూతను ఇవ్వడం ద్వారా వారు జీవితంలో ఇంకా ముందుకు రాణించే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా 250 మంది బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వడానికి తాను కూడా మార్గదర్శిగా నమోదు కావడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రపంచంలో తలసరి ఆదాయంలో తెలుగు వారు ప్రథమంగా ఉన్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆగస్టు 19 నుంచి పి4 అమలుకు నిర్ణయించడం జరిగిందని ఇందుకు సంబంధించి మార్గదర్శకాలను, విధివిధానాలపై ఒక బుక్లెట్ రూపొందించడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేది నాటికి పి4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా అనుసంధానం చేయడం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి పి4 అమలుకు ప్రభుత్వ నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు మెరుగైన తోడ్పాటు ఇచ్చేందుకు ఉద్యమ స్ఫూర్తితో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు.బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటీర్ గానే జరగాలన్నారు. ఎవరిని బలవంతం చేయవద్దని సహాయం చేయాలనే మనసున్నా సమయం లేని వారు ఉంటారని, మనసున్న వారు, మానవత్వం కలిగిన వారిని గుర్తించి పి4 వేదిక ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో అధికారులకు పలు సూచనలను చేశారు.

సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జెసి ఆదర్శ రాజేంద్రన్,

## ఆగస్టు 15 నుండి ఉచిత ప్రయాణం

**మంత్రి మండిపల్లి ప్రకటనతో తో మహిళల ఆనందోత్సాహాలు**

**5 రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం నిర్ణయం**

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చినప్పటినుండి ఉచిత బస్సు కోసం మహిళలు ఎదురుచూపులు చూస్తూ వస్తున్నారు. ఎట్టకేలకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్సు వసతి కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటనతో మహిళలు ఆనందోత్సాహాలు వ్యక్తపరుస్తున్నారు. ఏపీ ఎస్ఆర్టీసీకి చెందిన 5 రకాల బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ లలో మహిళలకు ఈ ఉచిత ప్రయాణ వసతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళలు ఉచిత ప్రయాణానికి నిర్ణయించిన 5 రకాల ఆర్టీసీ బస్సుల్లో ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్ లను గుర్తింపు కార్డుగా చూపించి ఉచిత ప్రయాణం చేసేలా ప్రభుత్వము ప్రకటన చేసింది. బుధవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి సంబంధించి ఆమోదముద్ర పడనుంది. ఈ పథకం వల్ల ప్రభుత్వంపై అదనంగా సాలీనా రూ. 1950 కోట్ల భారం పడనుంది. అయినా ప్రభుత్వము ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్న పట్టుదలతో భారాన్ని మోసేందుకు నిర్ణయించింది. 6700 బస్సులు కూడా ఈ ఉచిత బస్సు ప్రయాణం పథకం కోసం కేటాయిస్తూ , భవిష్యత్తులో ఈ పథకం కొనసాగేందుకు వీలుగా, ప్రభుత్వం భారం మోసేందుకు ఇబ్బందులు లేకుండా, ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయాలన్న ఆలోచన కూడా చేస్తున్నట్లు మంత్రి ప్రకటన స్పష్టం చేస్తుంది. ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి ప్రభుత్వము పూర్తిస్థాయిలో కసరత్తు చేసిన తరువాత ఈనెల 15 నుండి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. మొదట జిల్లాల వరకే ఉచిత బస్సు ప్రయాణాన్ని పరిమితం చేయాలని ప్రతిపాదనలు వచ్చినా ఇందువల్ల మహిళల అనేక ఇబ్బందులు పడతారని, తద్వారా ప్రభుత్వానికి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా పెద్దగా ప్రయోజనం ఉండదని, కనుక రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడినుండి ఎక్కడికైనా మహిళలు ప్రయాణించేలా ఉచిత బస్సు సౌకర్యానికి తుది నిర్ణయం తీసుకోవడం విశేషం. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి వయోపరిమితి లేకుండా రాష్ట్రమంతా ప్రయాణించ వచ్చని మంత్రి పేర్కొనడం పట్ల మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. ఉచిత బస్సు ప్రయాణం పథకములు ఎదురయ్యే ఇబ్బందులను కూడా ప్రభుత్వము పూర్తిస్థాయిలో పరిశీలన చేసి నివేదికలు తెప్పించుకొని తదనుగుణంగా ఉచిత బస్సు ప్రయాణ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం. కూటమి ప్రభుత్వము వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రాధాన్యతాపరంగా అమలుపరుస్తూ ముందుకు వెళ్తున్న నేపథ్యంలో మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన హామీని కూడా అమలుపరిచేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. మొత్తానికి రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఉచిత బస్సు ప్రయాణ పథకం ముఖ్యంగా సామాన్య, పేద, మధ్య తరగతి మహిళలకు ఎంతో ఉపయోగకరం కానుంది.

## ఓటమి భయంతోనే టీడీపీ భౌతిక దాడులు

**పులివెందుల, ఆగస్ట్ 5, ప్రభాత వార్త:**

పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే తెదేపా వర్గీయులు వైకాపా కార్యకర్త అమరేష్ , జడ్పిటిసి ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ రెడ్డి పై దాడి చేశారని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు వివాహ వేడుకలకు హాజరైన వైకాపా కార్యకర్త అమరేష్ ఇండిపెండెంట్ అభ్యర్థి సైదాపురం సురేష్ రెడ్డి లపై టిడిపి వర్గీయులు దాడి చేయడంతో గాయాలైన ఇరువురు దినేష్ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆసుపత్రి కి చేరుకొని గాయాలు అయిన ఇరువురిని పరామర్శించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొన్ని రోజులుగా ప్రచారంలో తిరిగిన టిడిపి నేతలు గెలవలేమనీ అర్థమయిందని అందుకే వివాహానికి వెళ్లిన వైకాపా కార్యకర్త అమరేష్, ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ రెడ్డి పై దాదాపు ఐదు వాహనాలలో ఓ 30 మంది దాకా శ్రీకర్ ఫంక్షన్ హాల్ వద్దకు వచ్చి కట్టెలతో రాడ్లతో అమానుషంగా దాడి చేశారని, ఇలా భయభ్రాంతులకు లోను చేసి ఎన్నికల్లో గెలవాలని టిడిపి భావిస్తుందని ఇక్కడ భయపడే వారు ఎవరూ కూడా లేరన్నారు. టిడిపి పాలనలో అభివృద్ధి, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని భావిస్తే పులివెందులలో జడ్పిటిసి ఉప ఎన్నికను స్వేచ్ఛాయిత న్యాయబద్ధమైన రీతిలో దమ్ముంటే నిర్వహించాలని ఆయన సవాలు విసిరారు. పోలీసులు అడ్డుపెట్టుకొని ఏం చేసినా జరుగుతుందని వైకాపా నాయకులను భయపెట్టి పబ్బం కడుక్కోవాలని చూడం టిడిపి వారి దద్దమ్మ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. టిడిపి వర్గీయులు ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఇలానే దాడులకు దిగి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే కోర్టుకు వెళ్తామని పోలీసులు న్యాయం చేయకపోయినా కోర్టులో న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా టిడిపి నేతలు దమ్ముంటే స్వేచ్ఛా వాతావరణంలో ఎన్నికలు నిర్వహించి వారి బలాన్ని నిరూపించుకోవాలని వారికి సవాల్ విసిరారు.

**దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం : డీఎస్పీ మురళి**

మంగళవారం సాయంత్రం శ్రీకర్ ఫంక్షన్ హాల్ వద్ద వైకాపాకు చెందిన అమరేష్ ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ రెడ్డి లపై దాడి చేసిన సంఘటనలో చికిత్స మద్దుతున్న వారిరువురిని డిఎస్పి మురళి ఆసుపత్రికి వెళ్లి ఘర్షణ జరిగిన విధానం పై ఆరా తీశారు. ఈ సంఘటనకు సంబంధించి దాడి చేసిన వారు ఎంత వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాథమికంగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## కడప గడపలో వేడెక్కిన ఉప పోరు

**పులివెందుల, ఒంటిమిట్ట బరిలో 22 మంది**

**రెండు స్థానాల్లో రెడ్ల మధ్యే వైసీపీ, టీడీపీ పోరు**

**ఒంటిమిట్టలో మంత్రి మండిపల్లి ప్రచారం**

**గ్రామాల్లో పోలీసుల కవాతు**

**రాజంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

వైసీపీ అధినేత సొంత జిల్లాలో జరుగుతున్న ఉప పోరు వేడెక్కింది. మంగళవారం అభ్యర్థుల ఖరారు జరగడంతో ప్రచారం ఊపందుకుంది. ఒంటిమిట్టలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఊహించని రీతిలో ఒంటిమిట్టలో ఐవీఆర్ఎస్ కాల్స్ కాదని వైసీపీ అభ్యర్థి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో తెలుగుదేశం పార్టీ కూడ అదే సామాజిక వర్గానికి చెందిన నేతను బరిలో నిలిపింది. పార్టీ అభ్యర్థిగా మంటపం పల్లెకు చెందిన ముద్దు కృష్ణారెడ్డికి చివరి నిమిషంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బి ఫారం తెచ్చి ఇచ్చారు. ఈ మేరకు సీఈఓ ఓబులమ్మను కలిసిన అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ వెంకట నరసయ్యలు పార్టీ అభ్యర్థికి ఇచ్చిన బీ ఫారంను అందజేశారు. మరోవైపు ఒంటిమిట్టలో రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు, మాజీ స్కిల్ డైవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ కొండూరు అజయ్ రెడ్డిలు ముమ్మర ప్రచారం నిర్వహించారు. వైసీపీ అభ్యర్థి ఇరగం రెడ్డి వెంకటసుబ్బారెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరో వైపు పులివెందుల్లో టీడీపీ అభ్యర్థిని శ్రీలతా రెడ్డిని గెలిపించాలని కమళాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ప్రభుత్వ విప్ మాధవిలు పులివెందుల మండలలోని నల్లపు రెడ్డి పల్లె తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీ అవినాష్ రెడ్డి స్వయంగా వైసీపీ తరపున పార్టీ అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డిని గెలపించాలని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి కూడ వైసీపీ అభ్యర్థి కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల ఖరారు జరిగిపోవడంతో నేటి నుంచి ఉప పోరు మరింత వేడెక్కనుంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు రెండు చోట్ల 11మంది చొప్పున బరిలో నిలిచారు. రెండు మండలాల్లో ప్రధాన పార్టీ అభ్యర్థులతో పాటు అదే పార్టీకి చెందిన నాయకులే స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలచడం విశేషం.

## మల్‌రెడ్డిగారిపల్లెలో మంచినీటి సమస్య పరిష్కారం

**కలికిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ మల్‌రెడ్డిగారిపల్లె గ్రామంలో మంగళవారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గంగాదేవి, డిప్యూటీ ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో రక్షిత మంచినీటి బోరుకు మరమ్మతులు చేయించడం జరిగింది. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది.

## వైసీపీ వారే దాడి చేసి ఆ నేపాన్ని టీడీపీ మీద రుద్దుతున్న వైసీపీ నేతలు

**పులివెందుల, ఆగస్ట్ 5, ప్రభాత వార్త:**

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి మీద వైసీపీ వారే దాడి చేసి ఆ నెపాన్ని టీడీపీ మీద రుద్దాలని వైసీపీ ప్రయాణిస్తోంది అని నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. మంగళవారం రాత్రి ఆయన మీడియాకు ఒక వీడియో విడుదల చేశారు. ఈ వీడియో లో ఆయన మాట్లాడుతూ ఒక గంట క్రిందట ఒక సంఘటన జరిగిందనీ ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీకి చెందిన అంకిరెడ్డి సురేష్ రెడ్డి అలియాస్ సైదాపురం చంటి అతని మీద టీడీపీ శ్రేణులు దాడులు చేశారు అని మేము ఇలాంటి దాడులకు భయపడం అని ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడడం జరిగిందనీ కానీ మేము ఎటువంటి దాడి చేయలేదు అన్నారు. అతను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడనీ అతనికి ఎన్నికల కమిషన్ బీ రువా గుర్తు కేటాయించడం జరిగిందన్నారు. వాళ్ళకు వాళ్ళకు మధ్య మనస్పర్థలు వచ్చి అతను స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందనీ వైసీపీకి చెడ్డ పేరు వస్తుంది అని గత మూడు రోజుల నుంచి వైసీపీ ముఖ్య నాయకులు బ్రతిమిలాడుతు,ప్రలోభ పెడుతూ,బయపపెడుతూ ఉన్నారన్న విషయం అందరికి తెలుసన్నారు.

## ఎంపీడీవో.గారు పింఛన్ ఇప్పించాలి

**ఓబులవారిపల్లి ఆగస్ట్ 5, ప్రభాత వార్త:**

ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ ఈ నిరుపేద అగ్రకులస్తుడైన రంప చెంగల్రెడ్డికి ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వం అందించే పింఛన్ అందలేదని మంగళవారం ప్రభుతో ఆయన బాధను వెళ్ళబుచ్చారు వివరాల్లోకి వెళితే ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లి గ్రామానికి చెందిన ఓసి కుటుంబానికి చెందిన నిరుపేద జీవనాధారం కూలి చేసుకుంటేనే దొక్కాడుతుంది పూరి గుడిసెలోనే జీవనాధారం ఇంతవరకు ప్రభుత్వం అందించే పెంచిన అందరం లేదని స్థానిక ఎంపీడీవో మల్రెడ్డి చెరువుతోనైనా అర్పించిన అందించాలని ఆయన అధికారులను వేడుకుంటున్నారు గతంలో కూడా వాలంటీర్లు పింఛన్ వచ్చేందుకు సహకరించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు ఈ నిరుపేదకు పింఛన్ అందేలా చొరవ. తీసుకోవాలని కోరుతున్నామన్నారు

## మిడ్డే మిల్స్‌ని పరిశీలించిన ఎంపిడిఓ

రామసముద్రం, ఆగస్ట్ 5 ప్రభాతవార్త

మండలం చొక్కాండ్లపల్లి పంచాయతీలోని పురాండ్లపల్లి గ్రామంలో మంగళవారం ఎంపిడిఓ గపూర్ డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ గ్రీన్ అంబాసిడర్ ద్వారా చేయడం జరిగింది. అలాగే ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ నందు చెత్త సేకరణ సమయంలో తడి చెత్త మరియు పొడి చెత్త వేరువేరుగా చేయవలసినదినిగా గ్రీన్ అంబాసిడర్లకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.వర్మి కంపోస్ట్ తయారుచేయాలని గ్రీన్ అంబాసిడర్ లకు తెలియజేశారు.అలాగే గ్రామంలో వాట్సాప్ గవర్నర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. చొక్కాండ్లపల్లి నందు 104 సందర్శించి ప్రజలకు వైద్యం చేస్తున్న వైద్యాధికారులను సంప్రదించారు చొక్కాండ్లపల్లె జడ్పీ హై స్కూల్ నందు మిడ్ డే మిల్స్‌ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భానుమూర్తి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విషగుళికలు మింగి వ్యక్తి ఆత్మహత్య

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఓ ప్రాంతంలో విష గుళికలు మింగి వైఎంఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఓబుల్‌రెడ్డి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనక్కాయల వ్యాపారం చేస్తున్న ఓబుల్‌రెడ్డి వ్యాపార లావాదేవీల్లో జరిగిన సరుకు తీసుకెళ్లడంలో డబ్బులు బాకీ ఉన్నాడని గంగిరెడ్డి అనే వ్యక్తి కొట్టడంతో మనస్తాపానికి గురై విష గుళికలు మింగి ఓబుల్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హోమస్ పేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఆత్మత్యకు గల కారణాలతో ఓ లేఖ కూడా రాసినట్లు సమాచారం. ఓబుల్‌రెడ్డి చేతిపై పెన్నుతో ఆత్మహత్యకు గల కారణాలు క్లుప్తంగా వివరించడం విశేషం.

## మేడికుర్తి పంచాయతీ కార్యదర్శిగా సతీష్

కలికిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త:

మండలంలోని మేడికుర్తి పంచాయతీ నూతన కార్యదర్శిగా సతీష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కలికిరి మేజర్ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సతీష్‌కు ఇటీవల ప్రభుత్వం కార్యదర్శిగా పదోన్నతి కల్పించింది. అనంతరం మేడికుర్తి పంచాయతీ కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మంగళవారం సతీష్ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

## గ్రామ చావిడి స్థలాన్ని ఆక్రమించిన ప్రైవేటు వ్యక్తులు

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల పట్టణంలోని సచివాలయం1 గ్రామ చావిడి స్థలంలో మంగళవారం కొంతమంది ప్రైవేటు వ్యక్తులు చుట్టూ ఫినిషింగ్, షెడ్లు వేసి ఆక్రమించిన విషయాన్ని పోరుమామిళ్ల మండల రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ ఈవో ఓబులేసు దృష్టికి వెళ్లగా వారు ఆ స్థలాన్ని సందర్శించి వెంటనే ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలంలో ప్రైవేట్ వ్యక్తులకు ఎటువంటి సంబంధం లేదని కేవలం ప్రభుత్వ సంస్థలకే ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అలా కాకుండా ఎవరైనా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నిరసన తెలిపిన అఖిలపక్షం

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల పట్టణంలో స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అఖిలపక్ష ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అన్న నినాదంతో విద్యుత్ కార్యాలయం వరకు నిరసన తెలియజేసి ఏడి రవిచంద్ర కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అన్వర్ భాష ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మనోజ్ కుమార్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, సఫా, వీరయ్య, చాంద్ భాషా, గురమ్మ, షాహిదా, జ్యోతి, ఆదెమ్మ, సిపిఎం నాయకులు గౌసియా, శ్రీను, రఫాయల్, రాజు, లోర్డు మేరీ,, వ అధిక సంఖ్యలో మండల నాయకులు ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్, ఏఐటీయూసీ, ఇన్సాఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాన్ కు ఓటేయండి న్యాయాన్ని గెలిపించండి

పులివెందుల,ఆగస్ట్ 5,ప్రభాత వార్త:

పులివెందుల జడ్పిటిసి స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేస్తే న్యాయాన్నీ గెలిపించండనీ, సొంత ఊరు వ్యక్తిని అఖండం మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మీపై ఉందని ఆర్ తుమ్మలపల్లి గ్రామంలో జరిగిన ప్రచారంలో ప్రజలను వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి రమేష్ యాదవ్ లు కోరారు. మంగళవారం అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డితో కలిసి వైకాపా నాయకులు ఇంటింటికి ప్రచారాన్ని వందల మంది నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవస్థానం నందు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఇంటింటి వద్దకు వెళ్లి మహేశ్వర్ రెడ్డి పండుగ రోజున మరణించిన విషయం మీకు అందరికీ తెలిసినదే అని కావున వారి కుటుంబానికి న్యాయం జరగాలంటే హేమంత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. టిడిపి ధనం పోలీసులతో అధర్మ పద్ధతులు ఎన్నికలలో గెలవాలని ప్రయత్నిస్తోందని ప్రజలందరూ ఏకమై వైకాపా పార్టీ గెలుపుకు కృషిచేసి తెదేపవారికి తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు. సొంత ఊరు వ్యక్తి అయినా ఏ మంత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని గ్రామ ప్రజలతో వారన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంటల భీమా గడువు పెంపు

దువ్వూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:

మండల పరిధిలో ఖరీఫ్ పంటలు సాగు చేసే రైతులు తమ పంటల భీమాను ఈ నెల 14వ తేది వరకు ప్రభుత్వం గడువు పెంచిందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరి, మినుము, వేరుశనగ, పసుపు తదితర పంటలు సాగు చేసిన రైతులు మీ సేవా కేంద్రాలకు వెళ్లి నిర్ణీత రుసుం చెల్లించి తమ పంటల భీమాను చేయించుకోవాలన్నారు. ముందుగా రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే వ్యవసాయయ సిబ్బంది దగ్గరికి పట్టాదారు పాస్ పుస్తకం, సెల్‌ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు తదితర వాటిని నమోదు చేసుకొని అక్కడ పంట నమోదు ధృవీకరణ పత్రాన్ని తీసుకొని మీసేవా కేంద్రానికి తీసుకొని వెళ్లాలని ఆయన సూచించారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలి

బ్రహ్మంగారిమఠం ఆగస్టు 05 ప్రభాతవార్త:

ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల కోరికల దినోత్సవం సందర్భంగా మంగళవారం మైదుకూరు నియోజకవర్గం ఏపీడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు కరెడ్ల కృష్ణ, మండల అధ్యక్షుడు లెక్కల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులు తాసిల్దార్ కార్తీక్ కు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల విలేకరుల సంఘం ఉపాధ్యక్షుడు అంబిశెట్టి వెంకటసుబ్బయ్య ,కార్యదర్శి సోమిరెడ్డిపల్లి నారాయణ, కె నాగేష్, తిప్పన నాగేంద్రబాబు, ముండ్లపాటి చంద్రశేఖర్, రసూల్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ మంజూరు చేయడం రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డుల లోటుపాట్లను సవరించి ప్రయోజనకరంగా డబ్ల్యూ జిహెచ్ పథకం వర్తింపజేయాలి, జర్నలిస్టులకు అక్రిడేషన్ జారీ జాప్యం చేయడం వల్ల అనేక సదుపాయాలను కోల్పోతున్నాం అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇల్లు స్థలాలను పట్టాలను వెంటనే మంజూరు చేయాలి. పలు డిమాండ్లపై నిరసన తెలియజేశారు.

## తంబళ్లపల్లె సిహెచ్సి పనితీరు మెరుగుపడాలి

తంబళ్లపల్లె ఆగస్టు 5 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె సిహెచ్ లో వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపడాలని డిసి ఎస్ హెచ్ ఆంజనేయులు సూచించారు. గత సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కి తంబళ్లపల్లె టిడిపి కూటమి నాయకులు సిహెచ్సి పనితీరుపై ఫిర్యాదు చేయడంతో ఆయన వెంటనే స్పందించి విచారణకు ఆదేశించారు. మంగళవారం డిసి ఎస్ హెచ్ ఆంజనేయులు ఆసుపత్రి తనిఖీ రావడంతో కూటమి నాయకులు మరో మారు ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యయ ధోరణితో గత నెలలో ఓ చిన్నారి మృతి చెందిందని ఇంకా పలు ఫిర్యాదులు చేశారు. ఈ విషయమై డి సి ఎస్ హెచ్ నాయకులతో భవిష్యత్తులో ఎలాంటి అసౌకర్యం లేకుండా కఠినంగా వ్యవహరిస్తామని ఆసుపత్రిలో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ తేజస్వి, డాక్టర్లు విక్రాంత్‌రెడ్డి, టిడిపి నాయకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపాకు కునుకు లేకుండా చేస్తున్న బిటెక్

పులివెందుల,ఆగస్ట్ 5, ప్రభాత వార్త:

పులివెందుల మండలంలో నియోజవర్గ ఇన్చార్జి బీటెక్ రవి వైసీపీకి రోజుకు ఒక షాక్ ఇస్తూ కునుకు లేకుండా చేస్తున్నాడు. పులివెందులలో వైసిపి పట్టు కోల్పోతుందని క్యాడర్ అంతా క్రమంగా చేజారుతోంది. జడ్పిటిసి ఉప ఎన్నిక ఎప్పుడు నోటిఫికేషన్ జారీ అయ్యిందో అప్పటినుంచి మండల పరిధిలోని రూరల్ ప్రాంతంలో పట్టు ఉన్న నాయకులందరూ ఒక్కొక్కరుగా టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారు. కూటమి ప్రభుత్వం యొక్క అభివృద్ధిని చూసి టిడిపి వైపు వలసలు వస్తున్నారని టిడిపి నాయకులు చెబుతున్నారు. మొన్న పుష్ప నాథ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి లు వైసీపీకి షాక్ ఇవ్వగా నిన్న ఇ.కొత్తపల్లికి చెందిన పుష్పగిరి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి సీఎం సమక్షంలో పార్టీలో చేరారు. మంగళవారం పులివెందుల మండల పరిధిలోని కణంపల్లి మరియు నలుపు రెడ్డిపల్లి , ఆర్ తుమ్మలపల్లి గ్రామాల నుంచి దాదాపు 80 కుటుంబాలు తెదేపాతీర్థం పుచ్చుకున్నారు. వైకాపాకు బలంగా పట్టున్న కన్నంపల్లి నుంచి 40 కుటుంబాలు టిడిపి నాయకులు పుష్ప నాథ్ రెడ్డి పార్థసారథి రెడ్డి శ్రీనాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో బీటెక్ రవి వారి కండువాలు కప్పి పార్టీలకు ఆహ్వానించారు. అలాగే జమ్మలమడుగు తెదేపా ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి, కమలాపురం యువనాయకులు పుత్త లక్ష్మిరెడ్డి, బీటెక్ రవి సోదరుడు భరత్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకట్రామిరెడ్డి సమక్షంలో కొత్తపల్లి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో నలుపు రెడ్డి పల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. పులివెందుల అభివృద్ధి బీటెక్ రవి తోనే సాధ్యమని బీటెక్ రవి నాయకత్వంలో పని చేసేందుకు మేము స్వచ్ఛందంగా వైసీపీ నుంచి టీడీపీలో చేరామని తెలిపారు.ఆర్ తుమ్మలపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో బీటెక్ రవి సమక్షంలో వైసిపి నుంచి తెదేపాలో చేరారు. కోపం ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైకాపా నుంచి వారు చేరినట్లు తెలిపారు.

## భజన పుల్లయ్య అకాల మృతి

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

భజన పుల్లయ్య గుండె పోటుతో మృతి చెందాడు. మండలం బొజ్జవారిపల్లెలో సోమవారం రాత్రి మహిళలకు కోలన్న భజన నేర్పిస్తూ 11 గంటల ప్రాంతంలో గుండె పోటుతో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈయన సొంత ఊరు పోరుమామిళ్లలోని లింగారెడ్డిపల్లె గ్రామం. ఇతనికి భార్య, ఒకు కుమార్తె ఉన్నారు. తన ప్రతిభతో అమెరికాలో కూడా భజన నేర్పిస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ స్థాయికి తీసుకొచ్చిన ఘనత ఒక భజన పులైకే దక్కింది. దాదాపు 1996 నుంచి బొజ్జవారిపల్లెలో భజన నేర్పిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలోనే రెండు నెలల క్రితం నుంచి మహిళలకు కోలన్నలో శిక్షణ ఇస్తూ రెండు పాటలు నేర్పిస్తూ టీ తాగుతూ గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. వెంటనే స్థానికులు ప్రొద్దుటూరు ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో ఆయన మృతదేహాన్ని తన సొంతూరికి తీసుకెళ్లారు. కొన్ని వేల మంది ఆయన మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు. ఆయన మృతి సమాజానికి తీరని లోటని భజన నేర్చుకున్న వారు బాధతప్త హృదయాలతో కన్నీరు కార్చారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో అవార్డు తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో వైఎస్ఆర్ హయాంలో రెండు సార్లు ఉత్తమ అవార్డు తీసుకున్నారు.

## ఎంపి మిథున్‌రెడ్డికి బెయిల్ రావాలని పూజలు

101 టెంకాయలు కొట్టిన వైసిపి నాయకులు

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

లిక్కర్ కేసులో అక్రమంగా అరెస్టు అయిన రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డికి బెయిల్ రావాలని మంగళవారం శ్రీ చౌడేశ్వరీ దేవాలయం ఆలయం వద్ద అమ్మవారికి పూజలు చేశారు. వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో 101టెంకాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ రాజకీయ కక్షతో ఎంపి మిథున్‌రెడ్డిని కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందన్నారు. అక్రమ కేసులు పెట్టిన కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ శ్రీచౌడేశ్వరీ అమ్మవారికి పూజలు చేసి ధ్వజస్థంభం వద్ద టెంకాయలు కొట్టారు. కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎంపి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. పెద్దిరెడ్డి కుటుంబంపైన రాజకీయ కక్షతోనే కేసులు పెట్టిందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి వైసిపి నాయకులు అండగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వైసిపి చేనేత విభాగం అధ్యక్షులు శీలం రమేష్, తొగట కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ శీలం రమణమ్మ, బేరంగి రేవతి, మునిశేఖర్, కౌన్సిలర్లు ఎంవి.రమణ, రామిశెట్టి శివయ్య, ఈశ్వర్‌నాయక్, శారదారెడ్డి, నాయకులు అనుపమ, మల్లికార్జునరెడ్డి, వినూతా బాయ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు మెరుగైన సెల్ ఫోన్లు అందించాలి

వేంపల్లె: ఆగష్టు 05 (ప్రభాత వార్త):

ప్రస్తుతం తమ వద్ద ఉన్న మొబైల్ ఫోన్లకు నెట్ వర్క్ సక్రమంగా పని చేయడం లేదని, వెంటనే నెట్ వర్క్ సక్రమంగా ఉన్న సెల్ ఫోన్లను అందించాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు సరస్వతీ, ప్రభావతి, శైలజా, శాంత, లక్ష్మి దేవిలు పేర్కొన్నారు. అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలోని సిడిపిఓ టేబుల్ పైన అంగన్వాడీ వర్కర్లందరూ తమ ఫోన్లను పెట్టారు. అలాగే ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు పని చేయని సెల్ ఫోన్లు మాకు వద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఫోన్లకు నెట్ వర్క్ సక్రమంగా అందకపోవడంతో తీవ్రమైన అంతరాయం ఏర్పడుతున్నదని చెప్పారు. ముఖ్యంగా యాప్ లో చేయాల్సిన పనులు చేయలేకపోతున్నట్లు చెప్పారు. గతంలో కూడా అనేకసార్లు ఈ సమస్యను ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే అంగన్వాడీ వర్కర్లకు మెరుగైన మొబైల్ ఫోన్లను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలని వినతి

పీలేరు ఆగస్టు 5 ప్రభాతవార్త :

రాష్ట్రంలో వర్కింగు జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు వెంటనే జారీ చేయడం సహా జర్నలిస్టుల పెండింగు సమస్యలు పరిష్కరించాలని పీలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మల్లెల జాకీర్, చంద్రశేఖర్ రాజు, నంద్యాల నాగరాజు, పెద్ద జాకీర్, ఖాదర్ బాషా, వెంకటేష్, మండల శాఖ పాత్రికేయులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక తహసీల్దార్ వినతి పత్రం అందజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కింగు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్లు జారీ చేయడంలో అనవసర జాప్యం చేస్తుందన్నారు. అక్రెడిటేషన్ లేక పోవడంతో జర్నలిస్టులు పలు సదుపాయాలను పొందలేకపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది దాటినా ఇంతవరకూ అక్రెడిటేషన్ నియమాల సవరణకు సంబంధించిన కొత్త జీవో విడుదల కాలేదు. దాంతో గత ప్రభుత్వం నాటి అక్రెడిటేషన్లు మాత్రమే ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఏడాదిలో పాత అక్రెడిటేషన్ల గడువును ఇప్పటికే మూడుసార్లు పొడిగించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రెడిటేషన్ల గడువు ఆగస్ట్ 31 వ తేదీకి ముగుస్తున్నది. మరోసారి గడువు పొడిగించకుండా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. వర్కింగు జర్నలిస్టుల పెండింగు సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర పిలుపు మేరకు 2025 ఆగస్ట్ 5 వ తేదీన చేపట్టిన రాష్ట్రవ్యాప్త డిమాండ్స్ డే సందర్భంగా ఈ వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీలేరు ప్రెస్ క్లబ్ సభ్యులు జి క్రియ, సుబ్రహ్మణ్యం, రవి రామానుజులు ,శ్రీనాథ్, అల్తాఫ్ ,రవి తిరుమలయ్య, తులసి కృష్ణ, సుబ్రహ్మణ్యం, భాను ప్రకాష్, లోకనాథం, సుబ్రహ్మణ, హరీష్, స్వామి, బావాజీ, మయూరినాథ్ గోపి, సుఫి, పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారు

కడప కార్పొరేషన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:

2024 ఎన్నికలలో సమయంలో ఉచిత మోసపూరిత వాగ్దానాలతో అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం 14 నెలలు అయితున్న ఒక పింఛన్ తప్పితే అమ్మవడి అరకొర అమలు చేసి ఆంక్షలు పెట్టినారని వైసిపి నాయకులు, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్ విమర్శించారు. మంగళవారం కడపలో ఆయన మాట్లాడుతూ కరెంట్ చార్జ్ లు పెంచమని ఎన్నికలలో ప్రచారం చేసి అధికారం లోకి వచ్చాక కరెంట్ చార్జ్ లు పెంచేశారు. మహిళలు, విద్యార్థులకు, నిరుద్యోగులకు మొండిచేయి చూపిందని విమర్శించారు. జడ్పీటీసీ అభ్యర్థులు తుమ్మల హేమంత్ రెడ్డి, ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి ని ప్రజలు ఆశీర్వదిస్తారన్నారు. కూటమి ప్రభుత్వానికి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో ప్రజల బుద్ధి చెప్తారన్నారను తెలిపారు.

## పరిశుభ్రత చర్యలు చేపట్టండి

దువ్వూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మూడిళ్లపల్లె గ్రామ పంచాయతీలో ప్రతి రోజు పరిశుభ్రత చర్యలు చేపట్టి స్వచ్ఛత మూడిళ్ల పల్లె పంచాయతీగా మారాచ్చలని ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలో వారు పర్యటిస్తూ పరిశుశ్రతకు సంబంధించిన కరత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రతి రోజు ఉదయం పూట హరిత రాయబారులు తడి, పొడి చెత్తను తీసుకోవడానికి వస్తారని వారికి తడి, పొడి చెత్తను అందించాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాటిని వేయరాదని హరిత రాయవరులకు అందించాలని అన్నారు. పంచాయతీ పరిధిలోని చిన్న సింగనపల్లె, మూడిళ్ల పల్లె, రాంసాయి నగర్ గ్రామాల్లో పరిశుభ్రతను చేపట్టి వీధులను శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అబ్దుల్లా పాల్గొన్నారు.

## కుందూలో 16వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం

దువ్వూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:

శ్రీశైలం ప్రాజెక్టు నుండి పోతిరెడ్డిపాడు ద్వారా విడుదల చేసిన కృష్ణా జలాలు కుందూ నదిలో మంగళవారం 16వేల క్యూసెక్కుల మేరకు ప్రవహిస్తున్నట్లు కేసీ కాలువ అధికారులు తెలిపారు. కుందూ నదిలోని రాజోలి వద్ద నీటి మట్టాన్ని పరిశీలించగా మంగళవారం 16 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందని వచ్చిన నీరంతా నెల్లూరు జిల్లాలోని సోమశీల రిజర్వాయర్‌కు పంపుతున్నట్లు తెలిపారు. అలాగే రాజోలి వద్ద మైదుకూరు, చాపాడు కాలువలకు పూర్తి స్థాయిలో నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం

దువ్వూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త:

ప్రభుత్వంలో పనిచేసే ఉద్యోగులకు బదిలీలు సహజం అని ఎంపీపీ కానాల జయచంద్రా రెడ్డి, ఎంపడీఓ రామకృష్ణలు అన్నారు. మంగళవారం మండలంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు అలాగే స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేసిన సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డిని సిబ్బంది ఘణంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ పనిచేశారో అక్కడ మంచి పేరు తెచ్చుకోవాలని అదే ఆ ఉద్యోగికి సంతోషకరమైన విశయం అన్నారు. ప్రభుత్వంలో పని చేసినప్పుడ బదిలీలు ఉంటాయని పనిచేసిన చోటు ఎలా మంచి పేరు తెచ్చుకున్నారో అక్కడకు వెళ్లిన చోట ప్రజలతో మమేకం అయి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. సన్మానించిన వారిలో సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, కృష్ణారెడ్డి, సురేంద్ర అలాగే వివిధ సిబ్బంది పాల్గొన్నారు. సన్మానించిన వారిలో సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, కృష్ణారెడ్డి, సురేంద్ర అలాగే వివిధ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి హరికృష్ణ యాదవ్, ఏంఈఓ వీరారెడ్డి, ఏపీఓ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

బ్రహ్మంగారిమఠం ఆగస్టు 05 (ప్రభాత వార్త):

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవం నిర్వహిస్తామని పిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు, మంగ్ల వారం రథోత్సవం నకు ఉభయ దాతలైనతూర్పు జంగాలపల్లి గ్రామ వాస్తవ్యులు హరిలింగం బ్రహ్మయ్య ధర్మపత్ని నారాయణమ్మ మరియు పిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారిపాల్గొనడం జరిగినది. పర్సన్ శంకర్ బాలాజీ మాట్లాడుతూ అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తున్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ

## బోనం శెట్టి రవీంద్రకు నివాళు

రామాపురం, ఆగస్టు 05, ప్రభాతవార్త

మండలంలోని సరస్వతి పల్లెకు చెందిన టిడిపి కార్యకర్త బోనం శెట్టి రవీంద్ర ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు రాయచోటి టిడిపి యువ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మంగళవారం టిడిపి కార్యకర్త బోనం శెట్టి రవీంద్ర మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. తెలుగుదేశం పార్టీ, నాయకులకు కార్యకర్తలకు మండిపల్లి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని మాకు మా పార్టీకి సేవ చేసిన ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుంటామన్నారు. ఆయన వెంట తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిగిలిన సీట్లు భర్తీకి ఆహ్వానం

రామాపురం, ఆగస్టు 05, ప్రభాతవార్త

మండలం గంగనేరు క్రాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల విద్యాలయంలో 2025,26 సంవత్సరానికి మిగిలి ఉన్న 120 ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పులి రామకృష్ణ తెలిపారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీ.సీ విభాగానికి చెందిన బాలురకు 120 సీట్లు 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంటర్మీడియట్ మొదటి .రెండవ నందు Bi.P.C, M.P.C. గ్రూపుల నందు విద్యార్థులకు సీట్లు ఖాళీగా ఉన్నాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆగస్టు 8వ తేదీ లోపల విద్యార్థి ఆధార్ కార్డు కుల దృవీకరణ పత్రం చరవాణి సంఖ్యతో నేరుగా కళాశాలకు వచ్చి సంప్రదించాలని కోరారు.

## ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులకు బ్రహ్మరథం

ఒంటిమిట్ట . ఆగస్టు. 05 ప్రభాతవార్త

ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికకు వైయస్ కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిగా ఇరగం రెడ్డి .సుబ్బారెడ్డి పోటీ చేస్తున్న నేపథ్యంలో ఆయనకు మద్దతుగా ఒంటిమిట్ట మండలంలో నిర్వహిస్తున్న ప్రచారానికి వైసీపీ ప్రధాన శ్రేణులు మంగళవారం తరలిరావడం జరిగింది. మాజీ డిప్యూటీ సీఎం అంజత్ భాష, రాజ్యసభ సభ్యుడు మేడ రఘునాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, జిల్లా జడ్పీ చైర్మన్ రామ్ గోవింద్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి. అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి ,కొరముట్ల .శ్రీనివాసులు పోటీ చేయుచున్న అభ్యర్థి ఇరగమ్ రెడ్డి .సుబ్బారెడ్డి మండలంలోని రాచపల్లి, సాలాబాదు,మలకాటి పల్లి గ్రామాల్లో పర్యటించి వాడవాడల్లో విస్తృత ప్రచారం నిర్వహించి తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరడం జరిగింది.

## నేను జన్మనిస్తే డాక్టర్లు పునర్ జన్మ నిచ్చాడు

సుండుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:

మండలం పరిధిలోని రాయవరంకు చెందిన సింధు తన 11 రోజుల పురిటి బిడ్డకు స్నానం చేస్తున్న సమయంలో బిడ్డ పొర పోయి ఊపిరితిత్తులలోకి నీరు చేరడం వల్ల ఊపిర ఆడక ప్రాణాపాయ స్థితిలో ఉన్న బిడ్డ ను సుండుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో పురిటి పిల్లల డాక్టర్లు అందుబాటులో ఉన్నారని తీసుకొచ్చానని, వెంటనే డాక్టర్ దిలీప్ గుప్తా మరియు డాక్టర్ ఫర్హా ఖనం ఇరువురు కలిసి మెరుగైన వైద్యం అందించి బిడ్డ ప్రాణాలు కాపాడారని, నా బిడ్డను కాపాడిన ఇరువురు డాక్టర్లకు రుణపడి ఉంటానని ఆమె తెలియజేశారు. మంచి సమయస్ఫూర్తితో సకాలంలో వైద్యం అందించి బిడ్డ ప్రాణాలను కాపాడిన డాక్టర్లు ఇరువురికి అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోకపోతే ఉద్యమం తీవ్రతం

ముద్దనూరు.ఆగస్టు05. ప్రభాతవార్త:

విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోకపోతే మరో బషీద్ భాగ్ తరహా ఉద్యమం తప్పదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మంగళవారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ వరద కిషోర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను భారంగా మారుతున్నాయని, గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతో మంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి ఏర్పడుతుందన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు సుదర్శన్, చరణ్ చంద్ర, అజయ్,రాము పాల్గొన్నారు.

## ఉచితంగా కంది,జొన్న,రాగి

ఒక్కొక రైతుకు 4 కిలోల చొప్పున విత్తనాలు పంపిణీ.

ముద్దనూరు.ఆగస్టు.05 ప్రభాతవార్త:

మండలంలోని పెనీకలపాడు గ్రామంలో జాతీయ ఆహార భద్రత మరియు పోషకాల యాజమాన్యం పథకము క్రింద కంది,జొన్న,రాగి మినికిట్స్ ను గ్రామ నాయకుడు కె.కాటమయ్య చేతుల మీదుగా మంగళవారం నాడు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో యల్.ఆర్.జి.52 రకం కంది విత్తనాలను ఒక్కొక్క రైతుకు 4 కిలోల చొప్పున 85 మంది రైతులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే జొన్న సి.యస్.వి.41 రకం విత్తనాలు 6 ప్యాకెట్లను అలాగ్ రాగి ఇంద్రావతి రకం 7 ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.రైతులు విత్తనాలను తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు నాగమణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం సిద్ధం కావాలి

రాజంపేట, ఆగస్టు5 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై ఇది మా లకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని కోరారు. మంగళవారం రాజంపేట ఏఐటీయూసీ కార్యాలయంలో గాలి చంద్ర అధ్యక్షతన జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 12వ నియోజకవర్గ మహాసభలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మూడవసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ సంపదలను కార్పొరేట్ రంగాల వారికి ధారాదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ నీటి మీద రాతలుగా మారిపోయాయని, ఉద్యోగాల కల్పన లేకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడబీకుబ్ ఉన్నారని విమర్శించారు. మరోవైపు రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారం చేపట్టిన ఇంతవరకు ఆ హామీలను తీర్చే దిశగా ఆలోచన చేయడం లేదని రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఉద్యోగ కల్పన కల్పిస్తామని చెప్పినటువంటి హామీలు నెరవేర్చలేదని అన్నారు. ఈనెల 10 నుండి 12వ తేదీ వరకు మదనపల్లిలో జరిగే సిపిఐ రెండవ మహాసభలు ఈ జిల్లా స మగ్ర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయింపు కొరకు ప్రధాన అజెండాగా జరుగుతున్నాయని, అదేవిధంగా రాష్ట్ర మహాసభలు ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో జరుగుతున్నట్లు ఈ మహా సభలకు

మహాసభలో మాట్లాడుతున్న పీఎల్ నరసింహులు

వందలాదిమంది కదలి రావాలని కోరారు. ఈ మహాసభల్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ జ్యోతి చిన్నయ్య నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ధార్ల రాజశేఖర్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగమ్మ సిపిఐ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ సిపిఐ సీనియర్ నాయకులు వెంకటయ్య నాయకులు నాగేశ్వరరావు రమణ ఓబులేష్ పరమయ్యగారి సుబ్రహ్మణ్యం ఈశ్వరయ్య శివయ్య వెంకటసుబ్బయ్య జమాల్ ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ శరత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

నియోజక కార్యదర్శిగా రెండోసారి తిరిగి ఎం శివరామకృష్ణదేవరావు ఎన్నికకాగా కార్యవర్గ సభ్యులుగా ఈ సికిందర్, గాలి చంద్ర కాటంశెట్టి వెంకటయ్య సర్తాజ్, శివయ్య, నాగేశ్వరరావు నరసింహులు, మహమ్మద్, పవన్ లతోపాటు మరో 21 మంది తో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మోలిక విధానాలపై అవగాహన సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న రమణ రావు

కె.వి పల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త:

పీలేరు డివిజన్ పరిధిలోని పీలేరు, కె.విపల్లి మండలాల్లో ఆర్‌బీకె సిబ్బందికి మూడు రోజులు శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ ఆధారిత పకృతి వ్యవసాయ కార్యక్రమం రైతు సేవా కేంద్రం దొడ్డిపల్లి నందు మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ సమావేశంలో పీలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు రమణా రావు మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ప్రాధాన్యత,పకృతి వ్యవసాయ మోలిక విధానాలకు సంబంధించి తెలిపారు. అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న డాక్టర్ పవన్ కుమార్, సుభాషిని సుబ్బరామయ్య వ్యవసాయంలో ఉపయోగించవలసిన ఘన జీవనామృతం, ద్రవ జీవనామృతం, బీజామృతం వివిధ రకాల కషాయాలను గురించి తయారు చేసే విధానాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్ మండల వ్యవసాయ అధికారిని రమాదేవి కేవీ పల్లి ఏవో మాధవి కరుణాకర్ అల్తాఫ్ నజీర్ రైతు సేవ కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## హుమాయూన్, షాజహాన్ సోదరులకు పలువురి నివాళులు

హుమాయూన్ ,షాజహాన్ పార్థివదేహాల వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

పీలేరు ఆగస్టు 5 ప్రభాతవార్త :

పీలేరు మాజీ సర్పంచ్ హుమాయూన్, ఆయన సోదరుడు షాజహాన్ ల మృతదేహాలకు పలువురు నివాళులు అర్పించారు. వైద్యం కోసం చెన్నైకు కారులో వెళుతూ మార్గంమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగళవారం హుమాయూన్, ఆయన తమ్ముడు షాజహాన్ మృతి చెందిన విషయం విధితమే. వీరి మృతదేహాలను పీలేరు పట్టణం, తిలక్ వీధిలోని మాజీ సర్పంచ్ గృహానికి తరలించారు. సమాచారం అందుకున్న పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం పీలేరుకు చేరుకుని హుమయూన్, అతని సోదరుడు షాజహాన్ మృతదేహాలకు నివాళులు అర్పించారు. అలాగే వారి సోదరులు సలీం, జహాంగీర్, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి, టిడిపి మండల పార్టీ కన్వీనర్ వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మండల కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, నాయకులు శౌకత్, కోడి రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్ ఎం డి షఫీ, తదితరులు పాల్గొని విచారం వ్యక్తం చేశారు.

### మాజీ సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీల నివాళులు

పీలేరు మాజీ సర్పంచ్ ఏఎస్ హుమయూన్, అతని సోదరుడు షాజహాన్ మృతదేహాలకు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎండపల్లి శ్రీనివాసులు రెడ్డి నివాళులర్పించారు. బుధవారం వారు పీలేరుకు చేరుకుని స్థానిక తిలక్ వీధిలో మృతదేహాల వద్ద అంజలి ఘటించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, జడ్పిటిసి రతన శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ డాక్టర్ కదిరి వెంకటరామయ్య, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి దివ్యాంగులకు ప్రత్యేక శిబిరాలు

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

దివ్యాంగులకు సహాయ జీవన పరికరాలు అందించేందుకు గానూ గుర్తింపుకు జిల్లాలో నేటి నుంచి మూడు రోజులు పాటు ప్రత్యేక గుర్తింపు శిబిరాలు నిర్వ హిస్తున్నట్లు వెలుగు సంస్థ కార్యదర్శి ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి తెలిపారు. అలిం కో సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ సహకారంతో ఈ శిబిరాలు జరగనున్నాయన్నారు. 6న రాయచోటి, చిన్నమండ్యం, సంబేపల్లి, గాలివీడు, పెద్దమండ్యం, ఎల్‌ఆర్‌పల్లి, రామాపురం జిల్లా పరిషత్‌హైస్కూల్‌లో శిబిరాలు జరుగుతాయన్నారు. 7న మదనపల్లె పట్టణం, రామసముద్రం, నిమ్మనపల్లె, కురబలకోట, పిటిఎం, బి.కొత్తకోట, తంబళ్ళపల్లె, మొలకలచెరువు జిల్లా పరిషత్‌హైస్కూల్స్ నందు నిర్వహించబడుతుందన్నారు. 8న వాయల్పాడు, గుర్రంకొండ, కలికిరి, కలకడ, పీలేరు పట్టణ, గ్రామీణ, కెవిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించబడుతాయన్నారు. ఈ శిబిరాల్లో వీల్‌చైర్స్, ట్రైసైకిల్స్, వాకింగ్ స్టిక్స్, ఛైర్స్, హియరింగ్ ఎయిడ్స్, కృత్రిమ అవయవాలు వంటి పరికరాలు అర్హులైన దివ్యాంగులకు అందించేందుకు గుర్తించడం జరుగుతుందన్నారు. శిబిరాల్లో పాల్గొనే వారు మెడికల్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్‌లను తప్పకుండా తీసుకురావాలని తెలిపారు.ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతి ఒక్క దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వాటప్స్ గవర్నెన్స్‌పై ర్యాలీ

కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

ప్రజల చేతిలో ప్రభుత్వం - వాటప్స్ గవర్నెన్స్‌పై మంగళవారం తెట్టు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ మండల అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ దనుంజనేయులు, ఎంపిడిఓ గంగయ్యలు మాట్లాడుతూ ప్రజల చేతిలో ప్రభుత్వం వాటప్స్ గవర్నెన్స్ ద్వారా సుమారు 200 పౌరసేవలను వినియోగించుకోవచ్చునని తెలిపారు. ఏ పని కావాలన్నా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇంటివద్ద నుంచే పొందవచ్చునని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వాటప్స్ ద్వారానే సేవలు పొందవచ్చునని, డబ్బు, సమయం ఆదా అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెట్టు గ్రామ సెక్రటరీ రామప్పనాయుడు, విఆర్ఓ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యపూజస్వామి తలనీలాల వేలంపాట

సిద్ధవటం ఆగస్టు 05 ప్రభాతవార్త

శ్రీ నిత్య నిత్య పూజ స్వామి కోనలో భక్తులు సమర్పించు తలనీలాల ప్రోగు హక్కు కొరకు మంగళవారం ఆలయ ఇన్చార్జ్ ఈవో శ్రీధర్, దేవాదాయ శాఖ రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్దన్‌ల ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు.01 సెప్టెంబర్ 25 నుండి 31 ఆగస్టు 26 తేది వరకు విడిదినాలు (కార్తీకమాసం2025 మరియు మహాశివరాత్రి 2026 మూడు రోజులు మినహాయించి) తలనీలాలకు ప్రోగు హక్కు కొరకు వేలంపాట నిర్వహించారు. సిద్ధవటంలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటకు జిల్లా లోని పలు ప్రాంతాల నుంచి వేలంపాటదారులు పాల్గొనగా అందులో కమలాపురంకు చెందిన నాగయ్య 5.10 లక్షల రూపాయలు హెచ్చు పాట పాడి దక్కించుకున్నారని ఆలయ ఈవో శ్రీధర్ తెలిపారు. గత ఏడాది తలనీలాల వేలంపాట ద్వారా 2,82,000 రాగా ఈ ఏడాది 5,10,000 పలికింది. దీంతో ఈసారి 2,28,000 అదనపు ఆదాయం ఆలయానికి రావడంతో అధికారులు,భక్తులు,స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

బద్వేల్ అర్బన్, ఆగస్టు 5, ప్రభాత వార్త

పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం వికలాంగుల అంగవైకల్య పరికరాలు కొలతల శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఆ లింకో కంపెనీ, విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ సంఘం వారి సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బద్వేల్ మున్సిపల్ కమిషనర్ బాధ్యత తీసుకొని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి రితేష్ రెడ్డి, బద్వేల్ మండల అభివృద్ధి అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంగవైకల్య పరికరాలకు దరఖాస్తు చేసుకోవడం జరిగినది. దరఖాస్తులు పరిశీలించిన తర్వాత వారికి పరికరాలు పంపిణీ కార్యక్రమము నిర్వహిస్తామని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగినది. అంగవైకల్యతో బాధపడుతున్న వారికి అండగా నిలబడతామని రితేష్ రెడ్డి హామీ ఇచ్చారు. కమిషనర్ ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయినందుకు విభిన్న ప్రతిభావంతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని బద్వేల్ స్థానిక అధికారులు మున్సిపల్ సిబ్బంది మరియు గ్రామపంచాయతీ సెక్రటరీలు జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ వెంకటసుబ్బారెడ్డి, విభిన్న ప్రతిభావంతుల సంఘం వారు కలసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు గొడుగునూరు బాలరాజు ఏరియా అధ్యక్షులు, చింతకుంట రఫీ పట్టణ అధ్యక్షులు, సలహాదారులు గంగనపల్లి మురళి, మహిళ వికలాంగుల విభాగం అధ్యక్షురాలు నాగమణి, సభ్యులు మల్లికార్జున రెడ్డి, మునీంద్ర , సుబ్బారెడ్డి, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ లు

రామసముద్రం, ఆగష్టు5 ప్రభాతవార్త

రామసముద్రం మండలంలో ఈనెల 10వ తేది నుండి రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామని ఎస్సై రమేష్ బాబు మీడియా సమావేశంలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుండి డ్రంక్ అండ్ డ్రైవ్, 11 నుంచి 17వ తేదీ వరకు అధిక వేగం,18 నుంచి 24 వరకు హెల్మెట్ లేని ప్రయాణానికి సంబంధించిన ఉల్లంఘనలపై డ్రైవ్ లు నిర్వహిస్తామని, 25 నుంచి 31 వరకు బ్లాక్ స్పాట్ల ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ చేపడు తున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

## రైతులకు శిక్షణ కార్యక్రమం

రామసముద్రం ఆగస్ట్ 5 ప్రభాతవార్త

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రామసముద్రం మండలంలోని కాప్పల్లె గ్రామంలో మామిడి కాయ కోతనంతరం తీసుకోవలసిన చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మదనపల్లి ఉద్యాన అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన శాఖ తరపున రైతులకు అందుబాటులో ఉన్న పథకాలైన మామిడి, అల్లనేరేడు, దానిమ్మ, జామ, వంటి పండ్ల తోటలకి రైతులకు సబ్సిడీలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు మల్చింగ్ పేపర్‌కు, పూల మొక్కలకు, కూరగాయల మొక్కలు నాటిన వాళ్ళకి ఎకరాకు 8000 రూపాయలు సబ్సిడీలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కెవికె శాస్త్రవేత్త డాక్టర్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ మామిడిలో ప్రస్తుతం చేయవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఇందులో భాగంగా కొమ్మ కత్తిరింపులు, ముదురు చెట్ల పునరుద్ధరణ, తల మార్పిడి విధానం మరియు కొత్తగా చెట్లు నాటే రైతులు ట్రైనింగ్/ ప్రూనింగ్ చేయవలసిన పద్ధతుల గురించి రైతులకు వివరించారు. అలాగే టమాటో, రోజా తోటలను పరిశీలించి రైతులకి సూచనలు చేసారు. మండల వ్యవసాయ అధికారి జాఫర్ మాట్లాడుతూ ప్రభుత్వం యంత్రికరణ ప్రతేక దృష్టి పెట్టి ప్రస్తుతం రైతులు వాడుతున్న అన్ని రకాల పరికరాలను సర్వే చేసి అలాగే రైతులకి కావలసిన పరికరాల వివరాలను ఆప్ నందు నమోదు చేసే కార్యక్రమం చేస్తున్నాం కావున కావలసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవలసినదిగా తెలియచేసారు. ఈ కార్యక్రమం లో మదనపల్లి ఉద్యానఅధికారి ఈశ్వర్ ప్రసాద్,కె. వి కె. శాస్త్రవేత్త డాక్టర్ ఏ. శ్రీనివాసులు వ్యవసాయ అధికారి జాఫర్, సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు నిర్వహించాలి.

తొండూరు ఆగస్టు 5 ప్రభాతవార్త:

మండల పరిధిలోని సంతకొవ్వూరు ప్రాథమిక అరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా వైద్యాధికారి శ్రావణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు ఫ్రైడేడ్రైడే ప్రాముఖ్యత గురించి మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారి శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్తపూతల టార్గెట్‌ను ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చెయ్యాలని,ప్రతి బుధువారం, ప్రతి శనివారం రక్తపూతలు ల్యాబ్‌కు ఇవ్వాలి అని,గ్రామాలలో ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ప్రతి శుక్రవారం సచివాలయం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ఇంటింటా లార్వా సర్వే నిర్వహిం చాలన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం. సూపర్ వైజర్ రాధ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమం సుపరిపాలనకు తొలి అడుగు

పెద్దమండెం ఆగస్టు 5 ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడంపై సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండల మాజీ టిడిపి పార్టీ కన్వీనర్ సిద్దవరం ప్రసాద్ కల్చర్లలో నిర్వహించారు ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మీకు ఏ పథకం అందలేదు మాకు తెలపాలని ఎందుకు అందలేదు ఆరా తీసి అందే విధంగా చర్యలు తీసుకుంటామని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్నదాత సుఖీభవ 15న ఉచిత బస్సు ప్రయాణం

## క్లాస్ రూమ్‌లో నేర్చుకునే దానికంటే
# ప్రాక్టికల్‌గా చూడడం కీలకం
ఎయు ఉపకులపతి సాయిబాబారెడ్డి

కెనరా బ్యాంక్ అధికారులతో విద్యార్థులు

**రాజంపేట, ఆగస్టు5 ప్రభాతవార్త**

విద్యార్థులు క్లాస్ రూమ్‌లో వినేదాటికంటే ప్రాక్టికల్‌గా చూడడం ఎంతో అనుభవం వస్తుందని అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఈ. సాయి బాబారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థుల కోసం "ఫ్రమ్ క్లాస్ టు కౌంటర్, ఎక్స్ప్లోరింగ్ ద కోర్ అఫ్ రిటైల్ బ్యాంకింగ్" అనే అంశంపై హెచ్డిఎఫ్సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, కెనరా బ్యాంక్ శాఖలకు ఫీల్డ్ ట్రిప్పు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ చాన్సలర్ డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్. మల్లికార్జున రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ విద్యార్థులు క్లాస్ రూమ్ లో నేర్చుకున్న సిద్ధాంతాలను ప్రాక్టికల్గా బ్యాంకుల్లో ఎలా అమలు చేస్తారో తెలుసుకోవాలన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఫీల్డ్ ట్రిప్ అభినందనీయమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు అనుభవం కల్పించి, విద్యను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బ్యాంకుల రోజువారీ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించారు. బ్యాంక్ మేనేజర్లు ,సిబ్బందితో ప్రత్యక్షంగా మాట్లాడుతూ కస్టమర్ సర్వీస్, లోన్ ప్రాసెసింగ్, ఖాతా నిర్వహణ, డిజిటల్ బ్యాంకింగ్ విషయాలను నేర్చుకున్నారు. రిటైల్ బ్యాంకింగ్ రంగంలోని అవకాశాలు, సవాళ్ళను అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ టి నవనీత, ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారులు

**కేవీ పల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో పుట్టబోయేది ఆడబిడ్డా లేక మగబిడ్డా అని అడగడం చట్టరీత్యా నేరం అని చింతపర్తి, నగరిమడుగు పి. హెచ్. సి ల వైద్యులు డాక్టర్ జులేఖ బేగం, డాక్టర్ నయీమ్ లు మంగళవారం అన్నారు. మండలం లోని చింతపర్తి, నగరిమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమం లలో ఆశాకార్యకర్తలకు, ఏ. ఎన్. ఎమ్, ఎమ్. ఎల్. హెచ్. పి లకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి. టి ) పై డి. ఎమ్. హెచ్. ఓ. ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుచు మన జిల్లా లో లింగ నిష్పత్తి 926ఉందని అనగా 1000మంది బాలురకు 926మంది అమ్మాయిలు ఉన్నారని తెలిపారు. ఆడ పిల్ల ఐన మగ బిడ్డ ఐనా సమానంగా చూడాలని వ్యత్యాసం చూపరాదనీ అన్నారు. గర్భిణీ సమయం లో స్కానింగ్ కేవలం పిండ ఆరోగ్య పరిస్థితి కోసం మాత్రమే చేస్తారణి తల్లులు గమనించగలరు అన్నారు. గర్భం లో పెరిగే పిండం యొక్క లింగం ఆడ లేదా మగ అని తెలుసుకోవడం చట్ట రీత్యా నేరం అన్నారు. అలా లింగం చెపినట్లయితే చట్ట రీత్యా ఇందులో పాల్గొన్న అందరు చట్ట రీత్యా శిక్షర్హులు అన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ. అరుణ, ఎమ్.పి.హెచ్.ఈ. ఓ. రామాంజులు, పర్యవేక్షకులు భానుబి, శారద, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## టిబీవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ఇంటింటా కార్యక్రమంలో ఎమ్మెల్యే

**మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

టిబి వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం జాతీయ క్షయవ్యాధి నిర్మూళన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే టిబి వ్యాధికి సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబీ రహిత దేశంగా ఉండేందుకు అందరూ సహకరించాలన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆసియాలోనే ఆరోగ్యవరం పెద్ద టీబీ ఆసుపత్రి అని తెలిపారు. ఈ వ్యాధిపట్ల వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి టీబీ వ్యాధి నిర్మూళనకు చర్యలు చేపట్టాలన్నారు. తొలుత ఎమ్మెల్యే పట్టణంలోని రామారావుకాలనీలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఏడాదిపాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల కరపత్రాల ద్వారా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షంషీర్, నాగూర్‌వల్లి, సురేంద్రరెడ్డి, నవీన్‌చౌదరి, రామ్మూర్తినాయుడు, రాగినేని రఘుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌తో కలసి ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిట్స్‌కు ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాల అవార్డు

**కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

కురబలకోట మండలం అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు ఉత్తమ కళాశాల అవార్డుకు ఎంపికైందని యూనివర్శిటి ప్రతినిధి డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఇండియన్ సొసైటి ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఏపి 2024 ఏడాదికిగానూ ఈ అవార్డు కింద మిట్స్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యానైపుణ్యం, పరిశోధన సహకారాలు, పనితీరు గుర్తింపుగా ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాల అవార్డుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డును ఈనెల 14న ఐఎస్‌టిఈ స్టూడెంట్స్ మరియు అవార్డు పంక్షన్ సందర్భంగా ఈ అవార్డును బహుకరిస్తారని ఆయన తెలిపారు. వినూత్న ప్రాజెక్టులు, సాంకేతికత, ఆవిష్కరణ రంగంలో అత్యుత్తమ పనితీరును గుర్తించి ఈ అవార్డులు దక్కాయని ఆయన తెలిపారు. ఈ గౌరవం ఇచ్చినందుకు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఐఎస్‌టిఈ ఏపి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్మార్ట్ మీటర్లు నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలి

**మైదుకూరు,ఆగస్టు 05,ప్రభాతవార్త :**

భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ), ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపు మేరకు రాష్ట్రంలో సామాన్య ప్రజలకు స్మార్ట్ మీటర్లను బిగించవద్దని మైదుకూరు విద్యుత్తు కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం డి.ఈ.శ్రీకాంత్ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శ్రీరాములు, నియోజకవర్గ కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్,ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ లు స్మార్ట్ మీటర్లు బిగించి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేయబోతున్నాడని, లోకేష్, మరికొంతమంది కూటమి నాయకులు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని ఆరోజు ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందని, మాట తప్పితే ఇప్పుడు మేము పగలగొడతామని కావున స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, ఇప్పటికే అక్కడక్కడ బిగించారని వాటి స్థానంలో పాత మీటర్లనే బిగించాలని, చంద్రబాబు నాయుడు ఈ సంవత్సర కాలంలో 15 వేల కోట్ల పైబడి విద్యుత్ ఛార్జీల పెంపు రూపంలో ప్రజలపై భారం మోపాడని, ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే ఎటువంటి విద్యుత్ ఛార్జీలు పెంచమన్న మాట నిలుపుకోవాలంటే పెంచిన చార్జీలను తగ్గించాలని, రకరకాల చార్జీల రూపంలో ప్రజలపై అమితమైన విద్యుత్ చార్జీల భారం మోపుతున్నారని వాటినన్నిటిని వెంటనే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపనిపక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు, దువ్వూరు మండల కన్వీనర్ రవి, కాజీపేట మండల నాయకులు లక్ష్మయ్య, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు పీరయ్య, శంకర్, ఓబులేసు, రైతు సంఘం నాయకులు రామ్మోహన్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు తిరుపతయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రసాద్, ఆటో యూనియన్ ( ఏఐటీయూసీ) నాయకులు ఖాదర్,మల్లేష్, మోలాలి,మాల మహానాడు నాయకులు విలియం,కుమార్, ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు కనకరాజు, నీలాపురం సుధాకర్, తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ మహోత్సవం

**బ్రహ్మంగారిమఠం ఆగస్టు 05, ప్రభాతవార్త**

జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో నేడు కన్నుల పండుగగా శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవం జరున్నట్లు పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర నలుమూల నుంచి వచ్చే భక్తులందరూ పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తరించాలని ఆయన కోరారు. ప్రథమ మాస కళ్యాణ మహోత్సవం సందర్భంగా దక్షిణ రాజా గోపురం పంచ కలశ ప్రతిష్టాపక కార్యక్రమం, గోపూజ, గర్భాలయం నుంచి కళ్యాణమూర్తుల ఊరేగింపు నూతన కళ్యాణ మండపం వరకు జరుగును. ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నూతన కళ్యాణమండపం విద్యుత్ దీపాలంకాలతో శోభాయానంగా వెలిగింది. వచ్చిన భక్తులకు సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం, చలువ పందిర్లు, పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

## భయ భ్రాంతులకు గురి చేస్తే తోలు తీస్తా

**పులివెందుల, ఆగస్ట్5 , ప్రభాత వార్త:**

పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక వేళా మండల ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తే తోలు తీస్తా అని టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లపురెడ్డిపల్లి గ్రామంలో జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కడప శాసనసభ్యురాలు మాధవి రెడ్డి, జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయ ణ రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జడ్పిటిసి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి పాల్గొన్నారు. చేసిన సందర్భంగా ప్రజల ఉద్దేశించి బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల ప్రజలు ఎలాగూ నాకే ఓటు వేస్తారు అనే ఉద్దేశ్యంతో పులివెందుల ప్రజలను కట్టు బానిసలుగా చూశారనిఈ ప్రాంత ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అరటిలో దళారితనంతో కోట్లు సంపాదించి ఈ ప్రాంత ప్రజలకు మాత్రం ఎటువంటి మేలు చేయలేదన్నారు. గాలివానకు దెబ్బతిన్న అరటి రైతులుకు జగన్మోహన్ రెడ్డి ఏమి చేయలేదని కానీ మేము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఇక్కడ లబ్ధిదారుల యొక్క జాబితా అంతా మా వద్ద ఉందని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే 83 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వాసు ,మాధవిరెడ్డి, రాంగోపాల్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటాం మీకు అండగా ఉండేందుకె బీటెక్ రవి ఫ్యామిలీ నుంచి ఆయన సతీమణి మారెడ్డి లతా రెడ్డి ని నిలబెట్టడం జరిగిందనీ మీకు ఎల్లా వేళా అండగా ఉంటాం మని మీ అమూల్యమైన ఓటును ఈ నెల ఆగస్టు 12 వ తేదీన సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

## చెత్త పన్ను వసూలులో నిజాలు నెగ్గు తేల్చాలి..

**కడప కార్పొరేషన్, ఆగస్టు 05ప్రభాతవార్త:**

కడప నగరంలో చెత్త పన్నులు వసూలు చేసి తమ జేబులు నింపుకొని నగర పాలక సంస్థ ఆదాయానికి గండి కొట్టిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్లు పాకా సురేష్, షఫీ లు కోరారు. సుమారు రూ. 8 కోట్ల చెత్త పన్ను స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ.. ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం కడప కార్పొరేషన్ మేయర్ ఛాంబర్ లో విలేకరులతో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేసినప్పటికీ కడప కార్పొరేషన్ లో మాత్రం వసూలు చేయడం దారుణం అన్నారు. సుమారు రూ.8 కోట్లు రికార్డులలో చూపించలేదన్నారు. చెత్త స్కామ్ లో నిజాలు నెగ్గు తేల్చి ఆ సొమ్ములను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కంచే సేను మేసిన చందంగా అవినీతికి పాల్పడిన వారితో ఎంక్వయిరీ వేస్తున్నారని.. అలాకాకుండా నిజాయితీ పరులైన అధికారులతో ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చెపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు కె.బాబు, బలస్వామి రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామాలక్ష్మారెడ్డి, వైసిపి నాయకులు సమ్మెట బసవరాజు, ఐస్ క్రీమ్ రవి, సుబ్బరాయుడు, రామకృష్ణారెడ్డి, త్యాగరాజు, శ్రీరంజన్ రెడ్డి, మల్లికార్జున, ఈ.రామచంద్రయ్య, పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ

**బద్వేల్. ఆగస్టు. 05(ప్రభాతవార్త)**

మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి నందు ఆశా సమావేశంలో తల్లిపాల ప్రాముఖ్యతపై సమావేశం మరియు మరియు ర్యాలీ నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.రాజేష్ కుమార్ వైద్యాధికారి మాట్లాడుతూ అమ్మ పాలు అమృతంతో సమానమని బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు బిడ్డకు పట్టించాలన్నారు ఇందులో ఎన్నో పోషకాలను ఉండే పిల్లల వ్యాధులను దూరంగా ఉంచవచ్చును అన్ని తల్లిపాలు వలన తల్లి బిడ్డకు అనుబంధం పెరుగుతుందని బిడ్డ పెరుగుదల అభివృద్ధికి అవసరమైన అన్ని పోషకాలు అందుతాయని వ్యాధి నిరోధక పెరుగుతుందని అలాగే తల్లికి కూడా గర్భసంచి, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా నివారిస్తుందని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమం ఆగస్టు 12వ తారీకు జరుగు జాతీయ నులిపురుగుల దినోత్సవం గురించి సంక్రమణ అసంక్రమణ వ్యాధుల పై మరియు జాతీయ కార్యక్రమంలో జననీ సురక్ష యోజన జనని శిశు సురక్ష కార్యక్రమం మరియు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ప్రోగ్రాం ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం గురించి 108, 104 చంద్రన్న చికిత్స ,గర్భస్థ పిండ నిర్ధారణ,బేటి బచావో బేటి పడావో బాల బాలిక నిష్పత్తిని గురించి మొదలగు కార్యక్రమం పైన ఆశ కార్యకర్తలకు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించడమైనది, ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జి.రాజేష్ కుమార్ డాక్టర్ జై వినయ్ కుమార్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

## తల్లి పాలు బిడ్డకు అమృతం

**పెండ్లిమర్రి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

మండలంలోని తుమ్మలూరు పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల ప్రాముఖ్యతపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్పన అవగాహన కల్పించారు. పుట్టిన గంట లోపే బిడ్డకు తల్లి పాలు తాపాలని అవి బిడ్డకు అమృతంతో సమానమని వ్యాధినిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడన్నారు. అలాగే బిడ్డ తల్లి మధ్య అనుబంధం ఏర్పడుతుందని తల్లిపాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి వైష్ణవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, బిడ్డలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం

**కలికిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

కలికిరిలో రూ.6కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన నల్లారి అమర్‌నాథ్‌రెడ్డి మెమోరియల్ ఆసుపత్రిని బుధవారంఉదయం 9 గంటలకు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వై.పవన్‌కుమార్ తెలిపారు. గతంలో రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించారు. అప్పటి నుంచి ప్రజలకు గర్భవతులకు సేవలు అందిస్తూ వచ్చారు. ఇటీవల ప్రభుత్వం మాతాశిశు సంరక్షణ కోసం ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, గర్భవతుల సంరక్షణ కోసం ప్రత్యేక బ్లాక్ భవనాలను నాబార్డ్ నిధుల ద్వారా రూ.6.48కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో ఆ భవనం నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. బుధవారం ఆసుపత్రి భవనాలను ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రారంభించేందుకు సిద్ధం చేశారు. బుధవారం ఎమ్మెల్యే ఆసుపత్రి ప్రారంభించి కలికిరి మండల ప్రజలకు మరింత వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోనున్నారు.

## పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

**కలికిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి, అధికారులు, గ్రామ పెద్దలు సహకరించాలని మర్రికుంటపలెన్ల పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గంగాదేవిలు పేర్కొన్నారు. పంచాయతీ అభివృద్ధిపై మంగళవారం వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలపై, పి-4 పథకంలో బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునే అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకొని వారిని ఆదుకోవాలని కోరారు. దీంతో గ్రామపెద్దలైన ఆనంద్‌రెడ్డి, చీకటిపల్లె చిన్నరెడ్డయ్య, పలువురు పెద్దలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ప్రభుత్వ ఆశయం నెరవేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మర్రికుంటపల్లె పంచాయతీ మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సర్పంచ్, గ్రామ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాలచే ధర్నా
### విద్యుత్ సబ్‌స్టేషన్‌ను వద్ద నాయకులు నిరసనలు

**మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :**

పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూఆఫ్ చార్జీలు వెంటనే తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదాని స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సోలార్, విద్యుత్ ఒప్పందాల్లో వైసిపి అవినీతిని కూటమి నేతలు కాపాడుతున్నారని ఆరోపించారు. ప్రజలందరూ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక రకాల పన్నుల భారాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ చార్జీల రూపంలో మరిన్ని మోయలేని భారాలు ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్‌చార్జీలు తగ్గిస్తామని చెప్పి ఎన్నికల హామీని తుంగలో తొక్కి భారీగా విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీనాథ్‌శర్మ, ముబారక్, తిరుమల, మాదవకుమార్, నరసింహా జయబాబు, నవీన్, నాగరాజు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## భర్త శారీరక బలహీనతలను హేళన చేయడం దుర్భాషలాడటం మానసిక క్రూరత్వమే
(ఒరిస్సా హై కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, ఆగష్టు 05 ప్రభాతవార్త :**

భార్య తన భర్త యొక్క శారీరక బలహీనత గురించి ఎగతాళి చేయడం అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం ఒక రకమైన మానసిక క్రూరత్వం అని ఒరిస్సా హై కోర్టు పేర్కొనింది. పనికమాలినవాడు, అంగ వికులుడు మొదలగు అవమానకరమైన పదజాలం ఉపయోగించడం విడాకులు మంజూరు చేయడానికి తగిన కారణమే అని అభిప్రాయపడింది. కుటుంబ కోర్టు జారీ చేసిన విడాకుల తీర్పును జస్టిస్ బిభు ప్రసాద్ రౌత్రాయ్, జస్టిస్ చిత్త రంజన్ దాస్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సమర్థించింది. ఓ వ్యక్తి సాధారణంగా మరొక వ్యక్తికి గౌరవం ఇవ్వాలని, భార్యా భర్తల సంబంధం విషయానికొస్తే భర్తకు శారీరక బలహీనత ఉన్నప్పటికీ భార్య అతనికి మద్దతు ఇవ్వాలని భావిస్తున్నాము, ఇక్కడ భార్య, భర్త శారీరక బలహీనత పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇది ఖచ్చితంగా మానసిక క్రూరత్వానికి సమానమే అని మా అభిప్రాయం, తన భర్త శారీరక వైకల్యం పట్ల భార్య క్రూరంగా ప్రవర్తించడానికి ఒక నిర్ధారణ అని కోర్టు వ్యాఖ్యానిస్తూ అప్పీలుదారు (భార్య) ప్రతివాది (భర్త) వివాహం జూన్ 01, 2016 న హిందూ సాంద్రాయానుసారం జరిగింది. వివాహమైన నాటి నుండి భార్య తన శారీరక బలహీనతను గురించి వ్యాఖ్యలు చేస్తూనే ఉందని భర్త ఆరోపించాడు. 2016 సెప్టెంబర్‌లో భార్య ఇంటిని విడిచిపెట్టి వెళ్ళి నచ్చచెప్పిన తరువాత 2017 జనవరిలో మాత్రమే తిరిగి వచ్చింది. తిరిగి వచ్చిన తరువాత కూడా భార్య వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, ఆమె తన శారీరక పరిమితులపై విమర్శలు చేస్తూనే ఉందని భర్త ఆరోపించారు. ఈ గొడవల ఫలితంగా ఆమె 2018 మార్చిలో ఇంటి నుండి వెళ్ళిపోవడమే కాకుండా భర్త మరియు ఆమె అత్త మామలపై ఐపిసి సెక్షన్-498ఎ (క్రూరత్వం) క్రింద ఆమె క్రిమినల్ కేసు నమోదు చేసింది. దాంతో భర్త 2019 ఏప్రిల్‌లో విడాకుల కొరకై పిటీషన్ దాఖలు చేయగా కుటుంబ కోర్టు వాస్తవాలను, ఆధారాలను పరిగణన లోనికి తీసుకుని విడాకులు మంజూరు చేసింది. భార్య విడాకుల ఉత్తర్వును సవాల్ చేస్తూ ఈ వైవాహిక అప్పీలును దాఖలు చేసింది. (ఎంఎటిఎ నెం.264/2023)

## స్మార్ట్ మీటర్లు వద్దు సాధారణ మీటర్లు ముద్దు

**వేంపల్లి: ఆగస్టు 05 (ప్రభాత వార్త):**

టిడిపి కూటమి పాలనలో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగాయని, బిల్లు ముట్టుకుంటే షాక్ కొట్టే విధంగా పెరిగాయని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస